# రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విద్యార్థులు




**జగిత్యాల టౌన్, అక్టోబర్ 14, అక్షర రేఖ న్యూస్** కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎస్జిఎఫ్ఐ కరాటే పోటీలు అండర్ 14,17, గర్ల్స్,బాయ్స్ పోటీలు గోదావరిఖని ఆర్ సి క్లబ్ లో నిర్వహించగ.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనముఖ్య అతిథులుగా ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్, ఎంఈఓ జింక మల్లేశం, పెద్దపెల్లి ఎస్జీఎఫ్ జిల్లా సెక్రెటరీ కె లక్ష్మణ్, కొమురోజు శ్రీనివాస్,పీఈటీలు సీనియర్ కరాటే మాస్టర్ లు పోటీలను ప్రారంభించారు.ఈ పోటీల్లో జగిత్యాలకు చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులు అత్యుత్తమమైన ప్రదర్శన కనబరిచి పథకాలను సాధించడం జరిగింది , వీరిలో గోల్డ్ మెడల్ 7, సిల్వర్ మెడల్స్ 12, బ్రాంచ్ మెడల్స్ 10, సాధించడం జరిగినది. విద్యారమెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థుల యొక్క వివరాలు. అండర్ 17బాయ్స్ - 40 కేజీ విభాగం లో ఎస్.రఘు సిల్వర్ మెడల్ - 45 కేజీ విభాగంలో కే.వరుణ్ బ్రోనజ్ మెడల్,- 54 కేజీ విభాగంలో డి.శివ గోల్డ్ మెడల్,- 58కేజీ విభాగంలో బి. రఘురాం బ్రాజన్ మెడల్,- 62కేజీ విభాగంలో ఎస్.అభిరామ్ సిల్వర్ మెడల్,- 68కేజీ విభాగంలో పీ. నిశ్విత్ గోల్డ్ మెడల్,- 70కేజీ విభాగంలో జీ. శివమణి బ్రాజన్ మెడల్. అండర్ 17గర్ల్స్ -36 కేజీ విభాగంలో ఆర్.అవంతిక సిల్వర్ మెడల్,-40 కేజీ విభాగంలో పీ.శ్రీజ గోల్డ్ మెడల్,-44కేజీ విభాగంలో ఎం. హిమజ సిల్వర్ మెడల్,-48 కేజీ విభాగంలో ఎన్. సుంశేర్య బ్రాజన్ మెడల్,-52 కేజీ విభాగంలో జీ. కావయ బ్రాజన్ మెడల్ అండర్ 14 గర్ల్స్,- 26 కేజీ విభాగంలో మధుమిత బ్రాజన్ మెడల్,- 30కేజీ విభాగంలో కే.కాత్యాయని బ్రాజన్ మెడల్,- 34 కేజీ విభాగంలో ఎం. లాస్య శ్రీ సిల్వర్ మెడల్,-38 కేజీ విభాగంలో కే. శివాని సిల్వర్ మెడల్,- 42కేజీ విభాగంలో శైమ మెహరీన్ సిల్వర్ మెడల్,-46 కేజీ విభాగంలో సువంకి పాల్ సిల్వర్ మెడల్,-50కేజీ విభాగంలో హర్షిత రూప బ్రాజన్ మెడల్,౦50 ఆఫ్రికాణం గోల్డ్ గోల్డ్ మెడల్ ౧అండర్ 14 బాయ్స్ -25 కేజీ కే. సాత్విక్ సిల్వర్ మెడల్స్,-30 కేజీ కార్తీక్ సిల్వర్ మెడల్స్,-35 కేజీ రోహిత్ సిల్వర్ మెడల్స్,-40 కేజీ నవదీప్ బ్రాజన్ మెడల్స్,-45 కేజీ సాత్విక్ గోల్డ్ మెడల్,- 50 కేజీ శ్రీమాన్ బ్రాజన్ మెడల్ -55 కేజీ హరికృష్ణ సిల్వర్ మెడల్,-60 కేజీ విక్షిత్ గోల్డ్ మెడల్స్,౦60 కేజీ అబ్దుల్ ముజుల్ గోల్డ్ మెడల్స్ సాధించారు. అత్యుత్తమమైన ప్రదర్శన కనబరచి పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను జగిత్యాల జిల్లా ఎస్జీఎఫ్ఐ సెక్రెటరీ చక్రధర్ రావు అభినందించారు, కరాటే కోచ్ లు యం .లింగయ్య, ఆరుముళ్ళ పవన్, శ్రీనివాస్, నరేష్, ఆకాష్ తదితరులు అభినందనలు తెలిపారు.

## జిల్లా కేంద్రం లోని సమాచార,

**పౌర సంబంధాల శాఖ కార్యాలయం లో ఔట్ సోర్స్ పద్ధతి లో అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్, ఫొటోగ్రాఫర్ గా ఆరు నెలల పాటు ( మార్చి 31, 2026) పని చేసేందుకు అర్హత గల వారి నుండి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:14** మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ కి జర్నలిజం లో ప్రభుత్వ గుర్తింపు సంస్థ ల నుండి పొందిన డిగ్రీ లేదా జర్నలిజం లో డిప్లమా చేసి ఉండడం తో పాటు, ప్రభుత్వ కార్యక్రమాల కవరేజ్, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబందించి..పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పాత్ర మొదలగు అంశాల మీద అవగాహన కలిగి ఉండాలని... అటువంటి వారి అనుభవానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు అలాగే ఫోటోగ్రాఫర్ కి సంబందించి... ప్రభుత్వ గుర్తింపు సంస్థ ల నుండి పొందిన డిగ్రీ తో పాటు.... జర్నలిజం లో, ఫోటోగ్రాఫి లో డిప్లమా ఉండాలని... టెక్నాలజీ కి అనుగుణం గా ఫోటోగ్రాఫి విషయం లో సాంకేతికంగా అన్ని అంశాల మీద పట్టు సాధించి...ప్రభుత్వ కార్యక్రమాల ఫోటో కవరేజ్, సంక్షేమ పథకాల కు సంబందించి డాక్యుమెంటరీ తీసేలా పరిజ్ఞానం కలిగి ఉండి... ఫోటోగ్రాఫర్ గా వారికి ఉన్న అనుభవాన్ని ప్రాధాన్యత తీసుకుంటామన్నారు అత్యధికంగా ఎవరికైతే ఉన్నతమైన అర్హత లు, ఎక్కువ కాలం పని చేసిన అనుభవం ఉంటుందో వారినే పరిగణలోకి తీసుకుంటామన్నారు అంతే కాకుండా దరఖాస్తు లు సమర్పించే అభ్యర్థులకు ఉన్న అనుభవం మీద లిఖిత పూర్వక పరీక్ష ను కూడా నిర్వహించి.. సెలక్షన్ కమిటీ ద్వారా క్షుణ్ణం గా పరిశీలించాకనే ఔట్ సోర్స్ పోస్టులకు తగిన అభ్యర్థులను తీసుకోవడం జరుగుతుందన్నారు ఆసక్తి గల వారు రేపటి ( 15-10-2025) నుండి ఈ నెల 17 వ తేదీ ( 17-10-2025) లోగ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం లో దరఖాస్తు లు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ అన్నారు

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పరిశీలించిన

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ జిల్లా/ అక్షర రేఖ) అక్టోబర్:14** మంగళవారం జనగామ మండలం పెంబర్తి గ్రామం వద్ద రూ.5 కోట్ల తో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరగాలని జాప్యం తగదన్నారు. పనులు నాణ్యతాపరంగా చేపట్టే విధంగా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రంజిత్ ఉన్నారు

# ప్రగలపాటి కనకరాజుకు సన్మానం

ప్రగలపాటి కనకరాజుకు జీవిత
సాఫల్య పురస్కారం
విద్యా సేవలకు గౌరవం
వాసవి క్లబ్స్ నుంచి విశిష్ట గుర్తింపు



**జగిత్యాల, అక్టోబర్14, అక్షరరేఖ న్యూస్** ఆర్య వైశ్య సమాజ సేవలో అగ్రగామిగా నిలిచిన కాకినాడకు చెందిన ప్రముఖ విద్యావేత్త, సేవా తత్వవేత్త ప్రగలపాటి కనకరాజు కి విశిష్ట గౌరవం లభించిన సందర్భంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఆయనను జీవిత సాఫల్య పురస్కారం కి ఎంపిక చేసినట్లు సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు వి.ఎన్. డైమండ్ ఎరుకుల్ల రామకృష్ణ ప్రకటించారు.విద్యా రంగంలో ఆయన చేసిన నిరంతర కృషి, ఆర్య వైశ్య సమాజ అభ్యున్నతికి చేసిన నిస్వార్థ సేవలు, విద్యా ప్రమాణాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రదర్శించిన అంకితభావం గమనార్హమని తెలిపారు. సమాజం పట్ల మానవతా దృక్పథం, సేవా పట్ల అంకితచిత్తం, సానుకూల మార్పుకు ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.వాసవి క్లబ్స్ సంస్థ తరఫున ప్రతి సంవత్సరం సమాజానికి విశేష సేవలు అందించిన వ్యక్తులను గుర్తించి గౌరవించడం ఒక సద్భావన కార్యక్రమంగా కొనసాగుతోందని ఎరుకుల్ల రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మానవత, సేవ, సామాజిక అభివృద్ధి పట్ల అంకితభావం కలిగిన వ్యక్తులకు గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. జీవిత సాఫల్య పురస్కార ప్రదానోత్సవం అక్టోబర్ ఇరవై ఎనిమిదో తేదీ, మంగళవారం, పుదుచ్చేరి నగరంలోని శెన్‌బేగా హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా పుదుచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి తి.ఎన్. రంగసామి ముఖ్య అతిథిగా హాజరై పురస్కారం అందజేయనున్నారు.ఈ సందర్భంలో జగిత్యాల కు విచ్చేసిన ప్రగలపాటి కనకరాజు జగిత్యాల పట్టణానికి చెందిన విద్య వేత్త ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్ వారిని ఘనంగా సన్మానించారు. తను వాసవి విద్యావేత్తలు, సామాజిక సేవకులు హాజరుకానున్నారు. ఈ గౌరవం ద్వారా సమాజానికి ఆయన చేసిన సేవలు మరింత ఆదర్శంగా నిలుస్తాయని వాసవి క్లబ్స్ అంతర్జాతీయ కార్యాలయం తరఫున తెలిపారు.వాసవి క్లబ్స్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రగలపాటి కనకరాజు విద్యా రంగంలోనే కాదు,మానవతా విలువల పరిరక్షణలోనూ ఓ మార్గదర్శి. సమాజంలో నైతికత, ఆత్మీయత, సానుకూలతను నాటడంలో ఆయన కృషి విశేషం. ఇలాంటి సేవా తత్వమున్న వ్యక్తులకు గౌరవం అందించడం మా బాధ్యత మాత్రమే కాక గర్వకారణం అన్నారు.సంస్థ వివరాల ప్రకారం, ఈ కార్యక్రమం వాసవి క్లబ్స్ యొక్క అంతర్జాతీయ సేవా దృక్పథంలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించబడుతుంది. సమాజానికి విశేష కృషి చేసిన వ్యక్తులని గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా సేవా భావాన్ని విస్తరించడం లక్ష్యంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా ప్రగలపాటి కనకరాజు స్పందిస్తూ ఈ గౌరవం నాకు వ్యక్తిగతంగా లభించినదేగాక, ఇది విద్యా రంగం పట్ల సమాజం చూపుతున్న గౌరవానికి ప్రతీక. వాసవి క్లబ్స్ వంటి సంస్థలు విద్య, సేవ, మానవత అనే మూడు విలువలను సమానంగా నడిపిస్తున్నాయి. ఈ గుర్తింపును నేను నా గురువులకు, సమాజానికి అంకితం చేస్తున్నాను అని తెలిపారు.వాసవి క్లబ్స్ సంస్థ సికింద్రాబాద్‌లో అంతర్జాతీయ కార్యాలయాన్ని నిర్వహిస్తోంది. ఈ అవార్డు కార్యక్రమానికి వివిధ రంగాల ప్రముఖులు, వాసవి క్లబ్స్ ప్రతినిధులు, సామాజిక సేవకులు, విద్యా సంస్థల నిర్వాహకులు హాజరుకానున్నారు. సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమం స్ఫూర్తిగా నిలుస్తుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

# కాకతీయ యూనివర్సిటీ పరిధిలో విద్యార్థులపై ఫీజుల భారం తగ్గించాలి..




**జార్జిరెడ్డి కాకతీయ యూనివర్సిటీ పరిధిలో పెంచిన డిగ్రీ ఫీజులు తక్షణమే తగ్గించాలని**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 14** ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొడ్డు రాము, గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల, కో కన్వీనర్ మహంకాళి రాణిలి లు అన్నారు. మంగళవారం స్థానిక ఖమ్మం నగరంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ నాయకులు బొడ్డు రాము, గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల కో కన్వీనర్ మహంకాళి రాణి మాట్లాడుతూ..... కాకతీయ యూనివర్సిటీ పరిధిలో చదువుకుంటున్న ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లలో చదువుకుంటున్న డిగ్రీ విద్యార్థులకు మొదటి, రెండో సంవత్సరానికి యూనివర్సిటీ డెవలప్మెంట్ తదితర పేర్లతో గత సంవత్సరం 910 వసూళ్లు చేస్తే ఈ విద్యా సంవత్సరం 2500 మరియు అన్నిరకాల సబ్జెక్ట్ ల పరీక్ష ఫీజు 3000 నుండి 4000 వరకు కట్టాల్సిన పరిస్తితి, విద్యార్థుల పై పెను భారం మోపింది అని లు ఆవేదన వ్యక్తం చేశారు.... యూనివర్సిటీ పెంచిన ఫీజు, గత ఏడాది ఫీజు వివరాలు పరిశీలిస్తే... స్టూడెంట్ రిజిస్ట్రేషన్ గత సంవత్సరం 400 ఉంటే 1200 చేశారు. స్టూడెంట్ రికగ్నిషన్ ఫీజు 400 కి 800. యూనివర్సిటీ టర్మినెంట్ ఫీజు 60 కి 300. స్టూడెంట్ వెల్ఫేర్ ఫాండ్ ఫీజ్ 50 కి 200 ఇలా గత సంవత్సరం మొత్తం 910 ఉంటే ఈ విద్యా సంవత్సరం 2500 మరియు పరీక్ష ఫీజు కలిపి అన్ని రకాల కోర్సులకి 3000 నుండి 4000 వరకు వసూళ్లు చేస్తున్నాయి అని, ప్రభుత్వం దగ్గర యూనివర్సిటీలు నిధులు తెచ్చుకోవడం చేతకాక, యూనివర్సిటీలు బతకడం కోసం ఫీజు లు పెంచి విద్యార్థులపై పెనుబారం మెపుతుందని, ఇదే అదునుగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో అదనంగా వసూలు చేసే పరిస్థితి ఉందని, యూనివర్సిటీ డెవలప్మెంట్ కి నిధులు లేకపోతే ప్రభుత్వంతో కొట్లాడి మంజూరు చేయించుకోవాలి కానీ ఇలా ఇలా విద్యార్థులపై పెనుబారం మోపి అదనపు ఫీజులు మోపడం సరిహంది కాదని, తక్షణమే పెంచిన ఫీజులను తగ్గించాలని, లేని ఎడల కాకతీయ యూనివర్సిటీ కార్యాలయం ను ముట్టడిస్తాం అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి నాయకులు హెక్షిత, హర్షిత, దివ్య, మనివిత, నర్మదా, మల్లేశ్వరి, ప్రశన్న, కుమారి, కృష్ణవేణి, లావణ్య, జాన్వీ, జన్సీ తదితరులు పాల్గొన్నారు. అభినందనలతో....జార్జిరెడ్డి ఖమ్మం జిల్లా కమిటీ 9491537904

## మండలవాసి ఎడెల్లి కావ్య, కు ఫార్మసీ, ఫార్మకోగ్నోసి విభాగంలో డాక్టరేట్




**జనగామ జిల్లా/( స్టేషన్ఘన్పూర్) అక్షర రేఖ) అక్టోబర్:14** డాక్టర్. ఎడెల్లి కావ్య తండ్రి ఎడెల్లి ఐలయ్య మరియు అన్నపూర్ణ ఒక మధ్య తరగతి కుటుంబము గ్రామం రాఘవాపూర్ స్టేషన్ ఘనపూర్ మండల్ విద్యార్థిని ఫార్మసీ మరియు ఫార్మకోగ్నోసి డిపార్ట్మెంట్ నందు డాక్టరేట్ పట్టాను అక్టోబర్ పదమూడునా కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదిగా ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ చెన్నై స్టేట్ న అందుకోవడం జరిగింది. అమ్మ, నాన్న ల కలని నెరవేర్చిందకు చాల సంతశోము వెక్తృత చేసారు. అలాగే కుటు బ సభ్యుల సపోర్ట్ తో విజయం సంధిచడ గర్వకారణ అని కావ్య తెలియజేసారు.

## వెంగళరావు నగర్ లో బూత్ కమిటీ సమావేశానికి సంబంధించి బూత్ కమిటీ సభ్యులతో సమావేశమైన కాంగ్రెస్ నేతలు

**పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి ఆర్ రమేష్ అక్షర రేఖ న్యూస్ అక్టోబర్ 14** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా వెంగళరావు నగర్ లో జరిగిన బూత్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్ ,విశ్వనాథన్ ,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ,వివేక్ ,సీతక్క ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ,మేయర్ గద్వాల విజయలక్ష్మి ,తో పాటు కార్పొరేషన్ చైర్మన్ లు రాయల నాగేశ్వరరావు,జంగా రాఘవరెడ్డి, అన్వేష్ రెడ్డి,జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా బూత్ కమిటీకి హాజరైన సభ్యులకు ట్రైనింగ్ ప్రోగ్రాం ఇచ్చారు.అనంతరం ఎన్నికల్లో నిర్వహించాల్సిన విషయాల అన్నింటి మీదా కూలంకషంగా వారితో చర్చించారు. ఈసందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గడపగడకు తిరిగి వివరించాలని ఆయన సూచించారు..ఎన్నికల ప్రచారంలో ప్రతి ఒక్క బుత్ కమిటీ సభ్యులు పాల్గొనాలని ఆయన తెలిపారు.

## మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకున్నదివ్యాంగులు

**యుడిఐడి సదరం క్యాంపుకు హాజరుకావాలిలి**

**జనగామ జిల్లా/ అక్షర రేఖ ) అక్టోబర్:14** జనగాం జిల్లాలోని వివిధ రకాల వికలాంగులు కొత్త వారు, రెన్యూవల్ వారు మీ సేవ లో యూడిఐడి వెబ్సైట్ లో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు రసీదులో ఉన్న ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చిన తేదీలలో జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన సదరం శిబిరానికి హాజరుకావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణి వసంత కోరారు. ఈనెల 15వ తేదీ నుండి కొనసాగే ఈ శిబిరం16,17,22,23,24,25,28,29,30, 31వ తేదీలలో ఆర్థో, దృష్టి , వినికిడి లోపం,మానసిక, తలసేమియా, క్రానిక్ న్యూరాలజీ, సంబంధిత వికలాంగులకు డాక్టర్ లచే క్యాంపులు నిర్వహించబడు తుందన్నారు. కొత్తవి 419 ఉండగా, రెన్యూవల్ 81 ఉన్నాయని మొత్తంగా 500 మందికి అవకాశం ఉన్నదన్నారు. యుడిఐడి సదరం స్లాట్ బుకింగ్ కు మీ సేవ లో రూ.35 లు మాత్రమే చెల్లించాలని, సదరం సర్టిఫికెట్ లో 40 శాతం కన్నా తక్కువగా ఉండి రిజెక్ట్ అయిన వికలాంగులు మీ సేవలో యుడిఐడి వెబ్సైట్లో కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉన్నదన్నారు. ఫోన్ కు మెసేజ్ వచ్చినవారు డాక్టర్ రిపోర్టులతో ఆధార్ కార్డు ఫోటో మీసేవ రసీదు తో జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన శిబిరానికి హాజరు కాగలరని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో.. జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ లకు సన్మానం...



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, అక్టోబర్ 14(అక్షర రేఖా న్యూస్):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ను , అడిషనల్ ఎస్పీ మహేందర్ , మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ లను సభ్యులు ఘనంగా సన్మానించారు.. అక్టోబర్ 21వ తేదీ పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసే విషయంలో జిల్లా ఎస్పీ, ఏఎస్పీలను వారు మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు.. అమరవీరుల పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జిల్లా ఎస్పీ హెడ్ క్వార్టర్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈసారి కూడా పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయాలని ఎస్పీ డివి శ్రీనివాస్ రావు సూచించారు. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తం అందుబాటులో ఉంటుందని వారు ఎస్పీ దృష్టికి తీసుకోవచ్చారు. అవసరమైన వారికి రక్తం అందుబాటులో ఉంటుందా? అని ఎస్ పి ప్రశ్నించారు.రక్తదాతల సమూహం కు సంబంధించిన ఒక గ్రూపును క్రియేట్ చేస్తే బాగుంటుందని ఎస్పీ అభిప్రాయం వ్యక్తం చేశారు.. అనంతరం మెదక్ డిఎస్పి డి ప్రసన్నకుమార్ కలిసి ఆయనకు కూడా సభ్యులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డి.జి. శ్రీనివాస శర్మ. ఎంసీ మెంబర్లు యాదగిరి, ప్రసాద్ తదితరులు ఉన్నారు

